ఆంధ్రజ్యోతి

గుంటూరు,

శుక్రవారం

31 జూలై, 2009

5

శుక్రవారం 31 జూలై, 2009 గుంటూరు, ఆంధ్రజ్యోతి

# ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

నల్లారుపాలెం(రేపల్లెరూరల్), జూలై 30(ఆన్‌లైన్): సమాజంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, క్రీడాకారులను ప్రోత్సహించాలని ఒలంపియన్ స్విమ్మర్ ఎం.షంషీర్‌ఖాన్ అన్నారు. స్పందన ఫౌండేషన్ ప్రతిభా ప్రాజెక్ట్(హైదరాబాద్) సహకారంతో రేపల్లె మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్(ఎంసిఏ) ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని నల్లారుపాలెం జడ్‌పి హైస్కూల్‌లో 12మంది పేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు హైస్కూల్ హెచ్ఎం పి.రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒలంపియన్ షంషీర్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలన్నారు. ఎంసిఏ కార్యదర్శి డాక్టర్ వి.ప్రకాశరావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఎంసిఏ చేయూతనిస్తుందన్నారు. కాగా 12మంది పేద విద్యార్థులకు స్కూల్‌యూనిఫామ్స్‌తోపాటు నోటు పుస్తకాలు, జామెంట్రీలు, బ్యాగ్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఒలంపియన్ ఎ.షంషీర్‌ఖాన్‌ను హైస్కూల్, ఎంసిఏ తరుపున పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కెవి సుబ్బారావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు స్కూల్‌యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న షంషీర్‌ఖాన్, ఎంసిఏ కార్యదర్శి ప్రకాశరావు

http://www.andhrajyothy.com/tabloids/2009/jul/31/Gnt/zDELTA5.PDF

శుక్రవారం | 31 జులై 2009 | సూర్య

## రేపల్లె, నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి

# తల్లిదండ్రులు, గురువులు దైవంతో సమానం

రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు వారి తల్లిదండ్రులతోపాటు గురువులు చెప్పినమాటలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని స్విమ్మింగ్ క్రీడాకారులు ఎండి.షంషేర్‌ఖాన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నల్లూరుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోని స్పందన ప్రతిభా ప్రాజెక్టు హైదరాబాద్‌వారి ఆర్థిక సహాయంతో ఎంసిఎవారి ఆధ్వర్యంలో పేదవిద్యార్థులకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు. అనంతరం పాఠశాలలోని 12 మంది విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, నోటు పుస్తకాలు, జామెంట్రిబాక్సులు, బ్యాగులు ఆయన అందజేశారు. తదనంతరం ఒలంపిక్స్‌లో పాల్గొని దేశప్రతిష్టను ఇనుమడింపజేసిన షంషేర్‌ఖాన్‌కు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంసిఎ కార్యదర్శి డాక్టర్ వేజళ్ళ ప్రకాశరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

http://www.suryaonnet.com/pdf/2009/july/31/gtr/gunturpage08.pdf